క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాజీపేట అర్బన్: హనుమకొండ సుబేదారిలోని 132 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల్లో భాగంగా సోమవారం ఉదయం 9నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని హనుమకొండ ఎన్పీడీసీఎల్ డీఈ సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్‌కాలనీ, రామాలయం, కేడీ కాలనీ, రెవెన్యూ కాలనీ, కేఎల్ఎన్‌రెడ్డి కాలనీ, చోటీ మసీదు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే, వరంగల్‌లోని కరీమాబాద్, గవిచర్లలోని 11 కేవీ సబ్ స్టేషన్లలో మరమ్మతుల్లో భాగంగా సోమవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ డీఈ మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ల పరిధిలోని ఉర్సు రోడ్డు, శివాలయం, గొల్లవాడ, సత్యసాయినగర్, వినాయక నగర్, ఆర్టీఏ టీచర్స్ కాలనీ, గవిచర్ల రోడ్డు, 4వ బెటాలియన్, శేషాద్రి హిల్స్, శాంతినగర్, మెట్ల బావి, సాకరాశికుంట, అండర్ బ్రిడ్జి రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఆయన పేర్కొన్నారు.

చిరువ్యాపారుల సహకార సంఘం కమిటీ ఎన్నిక



హన్మకొండ చౌరస్తా: హనుమకొండ ఫుట్‌పాత్ చిరువ్యాపారుల సహకార సంఘం నూతన కమిటీ ఎన్నికలు టైలర్‌స్ట్రీట్‌లో ఆదివారం జరిగాయి. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా ఏల్పుల ధర్మరాజు, అధ్యక్షురాలిగా గోనెల లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సారంగపాణి, ఉపాధ్యక్షులుగా సుద్దపాటి నాగేశ్వర్‌రావు, కంచర్ల అర్చన, ఆడెపు రాములు, సహాయ కార్యదర్శులుగా ఎండీ.హైమద్, మేకల సైదమ్మ, కొప్పు రజిత, కోశాధికారిగా బొమ్మసాని అశోక్‌తో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు సారంగపాణి తెలిపారు.

నందిహిల్స్ అభివృద్ధి కమిటీ ఎన్నిక



హన్మకొండ అర్బన్: నందిహిల్స్ కాలనీ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి సీహెచ్.మొగిలి తెలిపారు. హంటర్‌రోడ్డులోని న్యూసైన్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన కాలనీ పెద్దలు, సభ్యుల సమావేశంలో ఈమేరకు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వివరించారు. అధ్యక్షుడిగా పెసరు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిల్లా రవికుమార్, కోశాధికారిగా శ్రీరాముల రవీందర్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

అశోక కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నిక



కృష్ణారెడ్డి, అధ్యక్షుడు



వెంకటరామిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు



రామచందర్, ప్రధాన కార్యదర్శి

కాజీపేట అర్బన్: హనుమకొండలోని అశోక కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండల కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా కొలను వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బొడ్డిరెడ్డి భగవాన్‌రెడ్డి, మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా బుర్ర రామచందర్, సంయుక్త కార్యదర్శిగా తాటిపాముల శ్రీనివాసరావు, కోశాధికారిగా సీహెచ్.సతేందర్‌రెడ్డి, 11మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నిత్యావసరాల అందజేత



దేశాయిపేట: నగరంలోని 20వ డివిజన్ బీఎన్ రావుకు చెందిన రేణుకుంట్ల శేఖర్, 13వ డివిజన్‌కు చెందిన మంద క్రాంతి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఎలుకపెల్లి శ్రీధర్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాలకు 50కిలోల చొప్పున బియ్యంతో పాటు నిత్యావసరాలను అందజేశారు. సంస్థ సభ్యులు, మొలుగురి సరిత, రేణుకుంట్ల జ్యోతి, రేణుకుంట్ల స్పందన పాల్గొన్నారు.

ఘనంగా స్వాతి నక్షత్ర పూజలు

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో ఆదివారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని భక్త ప్రహ్లాద నరసింహస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జ్ దేవులపల్లి సదానందం ఆధ్వర్యంలో అర్చకులు రోహిత్ ఉపాధ్యాయ, హరికృష్ణ స్వామి అభిషేక పూజ క్రతువు నిర్వహించారు. సీనమ్మ, అరుణాదేవి, సుప్రజ, వెంకటసాయి, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.కోటిన్నర రోడ్డుపాలు

- న్యూశాయంపేటలో నాసిరకం రోడ్డు నిర్మాణం
- అనతికాలంలో పగుళ్లు తేలిన సింగిల్ లేయర్ బీటీ రోడ్డు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



శిలాఫలకం





న్యూశాయంపేటలో నిర్మించిన నాసిరకం సింగిల్ లేయర్ రోడ్డు

కాజీపేట అర్బన్: గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్‌లోని న్యూశాయంపేటలో రూ.కోటిన్నర జనరల్ ఫండ్‌తో నాసిరకం రోడ్డు నిర్మించారు. నిర్మించిన కొన్ని రోజులకే సింగిల్ లేయర్ బీటీ రోడ్డు పగుళ్లు తేలడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2022లో రూ.కోటిన్నర వ్యయంతో బీటీ, సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రేటర్ వరంగల్ మేయర్‌తో కలిసి అప్పటి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్.. శిలాఫలకానికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన ఏడాదిన్నర వరకు సదరు కాంట్రాక్టర్ జాప్యం చేస్తూ వచ్చి సాధారణ ఎన్నికల సమయంలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టి నాసిరకంగా నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకున్నాడు.

సింగిల్ లేయర్‌తో సరి..

న్యూశాయంపేట చౌరస్తా నుంచి రైల్వే గేట్ వరకు బీటీ, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన స్థానంలో కేవలం సింగిల్ లేయర్ మెటల్ (డాంబర్) రోడ్డును కాంట్రాక్టర్ నిర్మించి మమ అనిపించాడు. మరో లేయర్ కూడా వేస్తాడు అని ఇప్పటికీ స్థానికులు ఎదురుచూస్తూ ఉన్నారు. ఈవిషయమై అధికారులు, పాలకులు ఎవరూ పట్టించుకోవడం లేదు.

వర్షానికి రోడ్డు కొట్టుకుపోయింది



న్యూశాయంపేట చౌరస్తా నుంచి రైల్వే గేట్ వరకు ఏర్పాటు చేసిన సింగిల్ లేయర్ మెటల్ రోడ్డు గత వర్షాకాలంలో కురిసిన వర్షాలకు కొట్టుకుపోయింది. తిరిగి మట్టిరోడ్డు దర్శనమిస్తోంది. మెటల్ రోడ్డుపై ఏర్పాటు చేసిన కంకర, మెటల్ కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయి. దాంతో వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

- పెరుగు సురేష్, న్యూశాయంపేట

అధికారులు చొరవ చూపాలి



న్యూశాయంపేటలో బీటీ, సీసీ రోడ్డు నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి. నిర్మించిన అనతి కాలంలోనే సింగిల్ లేయర్ రోడ్డు పగుళ్లు తేలింది. నాసిరకం రోడ్డు నిర్మించిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. అధ్వానంగా మారిన రోడ్డుపై ప్రయాణం కొనసాగించాలంటే భయమేస్తోంది.

- శీలం చంద్రపాల్, న్యూశాయంపేట

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రామన్నపేట: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



మడికొండ: ఆత్మీయ సమ్మేళనంలో.. మడికొండ పాఠశాల పూర్వ విద్యార్థులు

రామన్నపేట: నగరంలోని ఏవీవీ హైస్కూల్‌లో 2002 – 2003లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారంతా ఒకచోట చేరి నాటి జ్ఞాపకాలు, ఉపాధ్యాయులతో ఉన్న అనుభవాలను పంచుకున్నారు. అనంతరం నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.భుజందర్ రెడ్డి, కరస్పాండెంట్, ఏవీవీ సంఘం కార్యదర్శి చందా విజయ్‌కుమార్, సంఘం కార్యవర్గ శాశ్వత సభ్యుడు చందా శ్రీకాంత్, పూర్వ విద్యార్థులు చంద్రప్రకాష్, వెంకటేష్, రంజిత్, అర్జున్, ప్రకాష్, గణేష్, చరణ్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

మడికొండ: మడికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003 – 2004లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మడికొండలోని పద్మశాలి సంఘం భవనంలో ఆదివారం జరిగింది. వారంతా ఒకచోట చేరుకుని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు అరుణదేవి, లక్ష్మీనర్సయ్య, మల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మానుజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణను సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు కుక్కల రాజేందర్, దాసరి వీరేష్, రావుల నాగరాజు, ఇంద రాజు, పల్లపు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలు అవసరమే

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



వండర్ కిడ్స్ ప్లేస్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

హన్మకొండ అర్బన్: చిన్నారుల భవిష్యత్ బలపడాలంటే నాణ్యమైన ప్రాథమిక విద్య, క్రీడలు అవసరమని, అలాంటి విద్యాసంస్థలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. కాజీపేట 61వ డివిజన్ వడ్డేపల్లి పరిధిలోని విజయ్‌పాల్ రెడ్డి కాలనీలో వండర్ కిడ్స్ ప్లేస్కూల్‌ను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పాతకోటి శ్రీనివాస్, కార్యదర్శి రమాదేవి, కార్పొరేటర్లు దాస్యం అభినయ్‌భాస్కర్, గుజ్జుల వసంత, నాయకుడు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త రవికి సన్మానం



కొత్త రవిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

కాజీపేట రూరల్: హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొత్త రవిని కాజీపేట బాపూజీనగర్ పోచమ్మగుడి ప్రాంగణంలో తేజోమయి మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మర్యాల కృష్ణ, బండి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలకుల సంక్షేమ సంఘానికి కొత్త రవి ముఖ్య సలహాదారుడిగా ఉండడం గర్వకారణమని అన్నారు. మాల సంఘం నాయకులు పప్పుల గోవర్ధన్, సీహెచ్.కొమ్మాలు, కాందారి రాజమౌళి, సిరిల్‌లారెన్స్, మైలారం శంకర్, కాళేశ్వరపు వెంకటేష్, బండి రాంచందర్, శేఖర్, యాదగిరి, బొట్టు రాజు, మహేందర్, ఉప్పల్‌రావు, వెంకటస్వామి, నర్సింగరావు, ప్రవీణ్, రాజేష్, సురేష్, రాజేందర్, జగన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు



సమావేశంలో మాట్లాడుతున్న కర్రె భిక్షపతి

న్యూశాయంపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను ఉధృతం చేయాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి ఏషబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో హనుమకొండ మండల 2వ మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ దేశంలో పాలక వర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేస్తూ, సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ప్రజాస్వామిక వాదులు తిప్పికొట్టాలని కోరారు. మహాసభలో హనుమకొండ దక్షిణ మండల సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 25 మంది కౌన్సిల్ సభ్యులతో సమితిని ఏర్పాటు చేశారు. నాయకులు కరుణాకర్, శ్రీనివాస్, స్టాలిన్, ఎల్లేశ్, రవి, నర్సయ్య, సంజయ్, వినయ్, లక్ష్మి, రజిత, దేవి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంద శ్రీకాంత్

విద్యారణ్యపురి: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు గురుకులాలు ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని సూచించారు. మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవటంతో కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏర్పాటవుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ బాధ్యులు సాయికుమార్, మల్లేశ్, రణదీప్, రూపేష్, అఖిల్, సమ్మయ్య, ప్రదీప్ పాల్గొన్నారు.

కల్వర్టు వద్ద చెట్ల కొమ్మల తొలగింపు



చెట్ల తొలగింపును పరిశీలిస్తున్న సీఐ

సాక్షి స్పందన

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండలోని రాజీవ్ గృహకల్ప సమీపంలోని కల్వర్టుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను మడికొండ పోలీసులు ఆదివారం తొలగించారు. ఈనెల 1వ తేదీన సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మడికొండ ఇన్‌స్పెక్టర్ పి.కిషన్.. జేసీబీ సహాయంతో చెట్లను ఆదివారం తొలగించారు. కల్వర్టును ఆనుకుని ఉన్న చెట్లను తొలగించి, ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించే విధంగా చర్యలు తీసుకున్న సీఐని పలువురు అభినందించారు. అలాగే, సాక్షికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గోపీనాథ్ మృతి.. పార్టీకి తీరని లోటు



గోపీనాథ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వినయ్‌భాస్కర్, నాయకులు

కాజీపేట అర్బన్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ చీఫ్‌విప్, పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో గోపీనాథ్ చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ సైన్యంలో ఒక సైనికుడిని కోల్పోయామని తెలిపారు. గోపీనాథ్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, జానకీరాములు, సదాంత్, ఖలీల్, చందర్, ఇమ్మడి రాజు, శ్రీధర్, ఇస్మాయిల్, సుధాకర్, రవి, ప్రశాంత్, రాకేష్ యాదవ్, వినీల్, స్నేహిత్ పాల్గొన్నారు.

కాజీపేటలో జోరుగా చేపల విక్రయం





కాజీపేటలో చేపలు విక్రయిస్తున్న వ్యాపారులు, కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

కాజీపేట: మృగశిర కార్తెను పురస్కరించుకుని కాజీపేట పట్టణంలో చేపల అమ్మకాలు ఆదివారం జోరుగా సాగాయి. మృగశిర కార్తె రోజు కొంచెమైనా చేపల కూర తినాలనే పెద్దల నానుడి ప్రచారంలో ఉంది. దాంతో వందలాది మంది చేపల కొనుగోలు కోసం ఎగబడ్డారు. మార్కెట్‌లో ప్రజల నాడి తెలిసిన వ్యాపారులు ప్రత్యేకంగా టెంట్లు వేయించి మరీ అమ్మకాలు జరిపారు. సాధారణ రోజుల్లో రూ.100 – రూ.120 వరకు కిలో చేపలు అమ్మిన వ్యాపారులు.. మృగశిర కార్తె అంటూ రూ.150 – రూ.200 వరకు విక్రయించారు. కొర్రమీను రూ.450 కిలో చొప్పున విక్రయించారు. కాజీపేట – సోమిడి రోడ్డు, బాపూజీనగర్ చేపల మార్కెట్, మదర్ థెరిస్సా విగ్రహం, రహమత్‌నగర్, విష్ణుపురి, సోమిడి ప్రాంతాల్లో చేపల విక్రయాలు జోరుగా సాగాయి.

బీఆర్ భగవాన్‌దాస్‌కు ఘన నివాళి



భగవాన్‌దాస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ సారయ్య తదితరులు

హన్మకొండ చౌరస్తా: కార్మికుల పక్షపాతి, పేదల పెన్నిధి, కమ్యూనిస్టు పోరాట యోధుడు బీఆర్ భగవాన్‌దాస్ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. భగవాన్‌దాస్ జయంతి సందర్భంగా హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జంక్షన్‌లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ఎమ్మెల్యే నాయిని పూలమాల వేసి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, కార్మికుల పక్షాన వారి హక్కుల సాధన కోసం భగవాన్ దాస్ అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్, భగవాన్‌దాస్ కుమారులు బీఆర్ లెనిన్, రాజ్‌సిద్ధార్థ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు. అలాగే, భగవాన్ దాస్ విగ్రహానికి బీఆర్ఎస్ హనుమకొండ అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

బీటెక్ విద్యార్థినికి ఆర్థిక చేయూత



భవ్యకు చెక్కు అందజేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

విద్యారణ్యపురి: హైదరాబాద్‌లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదవనున్న నిరుపేద విద్యార్థిని, హనుమకొండకు చెందిన కోమల్ల భవ్యకు విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీజు చెల్లింపునకు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో ఆదివారం జరిగిన సమావేశంలో దాతల సహకారంతో రూ.50 వేల విలువగల చెక్కును ఆ విద్యార్థినికి అందజేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ తెలిపారు. ఆ విద్యార్థికి ఇంజనీరింగ్ నాల్గో సంవత్సరానికి సంబంధించిన ఫీజు కూడా చెల్లించేందుకు విద్యా ఫౌండేషన్ బాధ్యత తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈమేరకు దాతలు కుందావజ్ఝల కృష్ణమూర్తి, కెప్టెన్ రమాదేవి, తెలంగాణ స్త్రీ సేవా సంస్థ బాధ్యులకు మహేందర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యా ఫౌండేషన్ బాధ్యులు కలకొట్ల నరేందర్, వేదాంతం లక్ష్మమ్మ, వెల్దండి లీల, నర్సింగరావు, విష్ణుమూర్తి, రాపాక సోమయ్య, కాంచనపెల్లి అనిత, వసంత, ఒయాసిస్ నిర్వాహకుడు చంద్రప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరికి మంత్రి పదవి కేటాయింపుపై హర్షం



హన్మకొండ అర్బన్: చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న సమ్మయ్య



కాజీపేట అర్బన్: మెపా కార్యాలయంలో సంబురాలు చేసుకుంటున్న నాయకులు

హన్మకొండ అర్బన్: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మండల సమ్మయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు నగరంలోని ఒయాసిస్ బాలుర ఆశ్రమంలోని ఆదివారం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనగాం శ్రీనివాస్ గౌడ్, ఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఒద్దిరాజు చంద్రప్రకాష్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

'మెపా' ఆధ్వర్యంలో సంబురాలు

కాజీపేట అర్బన్: వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా పదవీ ప్రమాణస్వీకారం చేయడంపై మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌ల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారుడు పులి ప్రభాకర్ ముదిరాజ్, కసువు వెంకటరమణ, చిరంజీవి, రామకృష్ణ, నీరటి రాజ్యం, అమ్మగారి శ్యామ్, పులి సదానందం, కోటేశ్వర్ రావు, మండల సమ్మయ్య, కట్ల విజయ్, ఆళ్ల నరేష్, వాసు శ్రీనివాస్, పులి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జయశంకర్ బడిబాట



విద్యారణ్యపురి: గుండ్ల సింగారంలో బడిబాట నిర్వహిస్తున్న మర్కజీ హైస్కూల్ ఉపాధ్యాయులు



వరంగల్: డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, స్థానికులు



రామన్నపేట: బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు



న్యూశాయంపేట: బడిబాట ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సురేష్ జోషి

విద్యారణ్యపురి: జిల్లాలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆదివారం కొనసాగించారు. ఇల్లిల్లు తిరుగుతూ ప్రచారం నిర్వహించి బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. గుండ్ల సింగారం గ్రామంలో ప్రభుత్వ మర్కజీ హైస్కూల్ ఉపాధ్యాయులు బడిబాటను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ హైస్కూల్ తెలుగు భాషోపాధ్యాయుడు వల్సపైడి, ఉపాధ్యాయులు ఎడ్ల శ్రీనివాస్, దూపాటి కిరణ్‌కుమార్, డాక్టర్ తుపాకుల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో..

వరంగల్: 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తోందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, నాయకుడు అడుప మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ, సుధ, శోభారాణి, నాయకులు ఆర్మూర్ కుమార్, పొడిశెట్టి అశోకాచారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ యాకుబీ, రిసోర్స్ పర్సన్ సుజాత, షహజాది, ఆకుల వనజ, అన్నపూర్ణ, ఎలేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

రామన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని మాజీ కార్పొరేటర్ ఎలుగం లీలావతి అన్నారు. నగరంలోని 23వ డివిజన్ గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు నాగమణి, శ్యామలరావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో డివిజన్ పెద్దలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. అనంతరం డివిజన్‌లో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్, బుచ్చిరెడ్డి, సంపత్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ధనలక్ష్మి, పట్నం పద్మ, ఆర్పీలు సరిత, మానస, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

న్యూశాయంపేట: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతోందని, అన్ని సౌకర్యాలున్న సర్కారు పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కార్పొరేటర్ సురేష్ జోషి సూచించారు. మసూమ్‌అలీ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి తమ పిల్లల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సుమలత, హెచ్ఎం డాక్టర్ బీవీఎస్.స్వామి, ఉపాధ్యాయులు కనకయ్య, భిక్షపతి, శ్రీధరాచార్యులు, కిషన్, దేవేందర్, మోహన్, తిరుపతి, శ్రీలత, నవ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.